# ప్రేమించాను కానీ...

యర్నా. కృష్ణ

''రేయ్.. వంశీ! ఒక్క నిమిషం..''

స్టూడియో షట్టర్ మూయబోతూ విజయ్ గొంతువిని చప్పున ఇటు తిరిగాను.

అతడు నా దగ్గరగా వస్తూ ''నీతో కొంచెం పనుంది. లోపలికి పద.. ఓ ఐదు నిమిషాలాగి వెళదాం.'' అన్నాడు.

''ఏమిట్రా అది?'' అర్థరహితంగా చూస్తూ లోపలికి నడిచాను.

ఇద్దరం కూర్చున్నాక, ''చెప్పరా...'' అన్నాను. విషయమేంటో అంచనా వేస్తూ.

''ఏం లేదురా. ఎల్లుండి నీకు ఏవైనా ప్రోగ్రామ్స్ ఉన్నాయా?'' అడిగాడు.

ఒక నిమిషం ఆలోచించాను. కేలండర్‌వైపు చూస్తూ ''లేవు'' అన్నట్టుగా తలూపి ''ఏం?'' అన్నాను.

''ఆరోజు నా ఫ్రెండ్ చక్రపాణి అనీ.. అతని పెళ్ళి! దానికి నువ్వు ఫోటోలూ, వీడియో తీయాలి.'' అన్నాడు.

''నో ప్రాబ్లమ్..'' తేలిగ్గా చెప్పాను.

''ఇంతకీ.. ఎవరీ చక్రపాణి?'' మళ్ళీ అడిగాను.

''నా ఫ్రెండ్. కంప్యూటర్ ఇంజనీరింగ్ చేస్తున్నాడు. త్వరలో అమెరికా వెళ్ళబోతున్నాడు.''

''అద్సరే.. నాతో ఎప్పుడూ చెప్పలేదతని గురించి.. ఎలా పరిచయం అని?''

''మా ఇంటి దగ్గరి పరిచయం స్నేహంగా మారిందిలే!''

''సరే.. ఆ స్నేహం ఏమిటో పెళ్ళిలో చూస్తాలేగానీ, కట్నం ఎంత తీసుకుంటున్నాడేమిటి?''

''కంప్యూటర్ ఇంజనీర్ కదా.. రేట్ ఎంత ఉంటుందో నువ్వే అంచనా వేయి...''

''బహుశా ఓ..'' చెప్పబోయి, అంతలో ఎవరో కస్టమర్ రావడంతో అతనికి ఫోటోలు డెలివరీ చేయడంలో నిమగ్నమయ్యాను.

విజయ్ లేచాడు.

''సరే. నే వెళ్తా్నా. మళ్ళీ రేపు కలుస్తాను'' అని బయటకి నడిచాడు.

''ఉండు.. నేను కూడా వస్తున్నాను'' కస్టమర్‌ని పంపేసాక విజయ్‌తోపాటు బయల్దేరుదామని లేచాను.

కానీ.. మర్నాడు ఆదివారం కావడంతో ఆ తర్వాతి రోజు విజయ్ చెప్పిన పెళ్ళి ప్రోగ్రామ్ గుర్తొచ్చి, దాని కోసం ఫోటోఫిల్మ్, వీడియో కెమెరా, క్యాసెట్, లైట్స్.. వగైరా సిద్ధం చేసుకోవాలనే ఆలోచన రావడంతో వెళ్ళే ప్రయత్నాన్ని విరమించుకున్నాను.

''ఏరా.. వెళ్ళమంటావా? వస్తున్నావా?'' బైట్నుంచి విజయ్ కేకేసాడు.

''ఆ! వెళ్ళు.. నాక్కాస్త పనుంది. తర్వాత వస్తాను'' చెప్పాను.

అతడు వెళ్ళిపోయాడు.

ఒకసారి అన్నీ సరిచూసుకున్నాను.

సరంజామా అంతా బ్యాగ్‌లో సర్దుకొని ఇంటికి బయల్దేరేసరికి చాలా టైమ్ పట్టింది.

భోంచేసి పడుకున్నాను కానీ... వెంటనే నిద్రపట్టలేదు.

రాత్రి చాలాసేపు ఆలోచిస్తూ ఉండిపోయాను. ఎందుకో తెలీదు.. నా ఆలోచనలన్నీ 'నా' పెళ్ళి చుట్టే తిరిగాయి.

• • •

''ఆ! శాస్త్రిగారూ, వచ్చేసారా రండి.. రండి.. అన్నీ రెడీ చేసి ఉంచాం. మీకోసమే ఎదురుచూస్తున్నాం.''

''ఓ అనసూయా.. అబ్బాయికి త్వరగా స్నానం చేయించాలి. వేడ్నీళ్ళు కాగాయా, లేదా?''

''బాబాయ్.. పెళ్ళికొడుక్కి కాలిగోళ్ళు తీయాలి. కాస్త మీరు ఆపని చూసుకుందురూ..''

''ఇదిగో ఉమా.. పసుపు కలుపు. అక్కయ్యని పిలిచి చక్రపాణి బట్టలు రెడీగా పెట్టమను.''

పెళ్ళికొడుకు ఇంట్లో వాతావరణమంతా పెళ్ళి సంబరంతో హడావిడిగా ఉంది.

వీడియో కెమెరాని సరిగ్గా సెట్ చేసుకొని ముఖ్యమైన వాళ్ళనీ, పెళ్ళి పనులకి సంబంధించిన ప్రతి దృశ్యాన్నీ చిత్రీకరిస్తూ తిరుతున్నాన్నేను.

విజయ్ నా ప్రక్కనే ఉండి చక్రపాణి వాళ్ళ బంధువుల్ని చూపిస్తూ వాళ్ళెవరెవరో చెబుతున్నాడు.



పెళ్ళికొడుక్కి కాలిగోళ్ళు తీయడం, నలుగు పెట్టడం, స్నానం చేయించడం.. పూర్తయ్యాయి.

నేను పెళ్ళికొడుకు ముఖాన్ని క్లోజప్‌లో జాగ్రత్తగా కవర్ చేస్తున్నాను.

బుగ్గన దిష్టిచుక్క పెట్టారు. తలకి పాగా, నుదుటి బాసికంతో, కళ్యాణ తిలకంతో వెలిగిపోతున్న చక్రపాణి ముఖాన్ని ఒకసారి కెమెరాలోంచి తలప్రక్కకి తిప్పి చూసాను.

అతడి ముఖంలో ఏదో మెరుపు కాంతులీనుతూ తిరుగాడుతోంది.

నాకు కొద్దిగా ఆశ్చర్యం, మరికొంచెం ఆసక్తీ కలిగాయి.

బహుశా.. 'పెళ్ళికళ' అంటే ఇదేనా?

మానసికంగా, శారీరకంగా ఒకటయ్యే రెండు జీవితాల్ని ముడివేసే బంధం ఇచ్చే ఉత్సాహం, సంతోషం ఈవిధంగా ప్రస్ఫుటమై కాంతినిస్తుందా?

మరోసారి చక్రపాణిని నిశితంగా చూసాను.



నాకు అతడి ముఖంలో కన్పిస్తున్న 'పెళ్ళికళ' చూస్తుంటే, ఎందుకో.. ముచ్చటనిపించింది.

''వంశీ.. ఒన్ మినిట్!'' విజయ్ పిలవడంతో తల తిప్పాను.

చక్రపాణి పక్కనే ఉన్న విజయ్ వంక చూసాను ఏమిటన్నట్లుగా.

''ఇలా రా!'' మళ్ళీ పిలిచాడు.

కెమెరాని నా అసిస్టెంట్ మల్లేష్‌కి అందించి వారి దగ్గరికెళ్ళాను.

''చక్రపాణీ.. వీడే వంశీ! హైస్కూల్ నుంచి కాలేజీదాకా ఒకేచోట కలిసి చదువుకున్నాం. నా బెస్ట్‌ఫ్రెండ్. బియస్సీ కంప్లీటయ్యింది. వాళ్ళమ్మా నాన్నకి వీడొక్కడే కొడుకు..'' పరిచయ పూర్వకంగా చెప్పాడతడు.

''హలో.. గ్లాడ్ టూ మీట్ యూ! ఐయామ్ చక్రపాణి..'' చేయి చాచాడతను.

''మీ గురించి విజయ్ చెప్పాడు'' అంటూ నేనూ నవ్వుతూ చేయందించాను.

తన ప్రక్కనున్న మరికొందర్ని కూడా పరిచయం చేసాడతను.

చక్రపాణి ముఖంలోని కాంతికి చిరునవ్వు తోడయి మరింత అందాన్నిచ్చింది.

నాకెందుకో ఆ క్షణాన మనసులో నా పెళ్ళి గురించిన ఆలోచన రూపుదిద్దుకోగానే అప్రయత్నంగా గుండె లయ తప్పింది.

స్త్రీ పురుషులిరువురికీ జీవితంలో మరపురాని, అందమైన మలుపు.. పెళ్ళి!

దూర దూర ప్రదేశాల్లో ఉన్న బంధువుల్నీ, స్నేహితుల్నీ, ఆత్మీయుల్నీ ఒకచోట దరిచేర్చి మమతానుభూతుల్ని పంచి, పండుగకాని పండుగ తెచ్చేది ఈ పెళ్ళే కదా..?

ఎన్నో ఆశల్నీ, కలల్నీ, బాధ్యతల్ని అనుభవించే 'ఒంటరి' జీవితాన్ని 'తోడు' అనే చేయూతతో మరింత మురిపించి, మైమరిపించి, అర్థవంతం చేసే ఏకైక బంధం.. ఈ వివాహం!

''అన్నట్టూ.. పెళ్ళికూతుర్ని వీడియో తీసేది లేదా?'' అడిగాన్నేను.

''వాళ్ళ తరపు నుంచి వాళ్ళు కూడా ఓ వీడియోగ్రాఫర్‌ని పెట్టుకున్నార్టలే. ఎటుతిరిగీ ఇద్దరి కెమెరాలు కలుసుకునేది పెళ్ళిలోనే..'' చెప్పాడు విజయ్.

''రెండు కెమెరాలెందుకూ.. వేస్ట్‌కదా!'' చెప్పబోయాను.

''..ఎవరి ముచ్చట వారిది. ఎవరి ఖర్చు వారిది అయినప్పుడు మధ్యలో మనకెందుకు?'' అన్నాడు. నేనిక మాట్లాడలేదు.

''మరి.. మీ మేరేజెప్పుడు వంశీ?'' చక్రపాణి ప్రశ్నకి అతన్ని చూసి నవ్వాను.

''కళ్యాణమొచ్చినా, కక్కొచ్చినా ఆగదంటారు... కానీ, ఆ

## బాధ



పేషెంటుకి బోధపరుస్తున్నాడు డ్యాక్టరు. ''ముందు నీ బాధ రూపాయంత వుందనుకో, ఇప్పుడు ఎంత తగ్గింది. అర్ధ రూపాయా? ముప్పావలా?'' అడిగాడు డ్యాక్టరు.

''మీరు అలా చెప్తే నాదగ్గర అసలు బాధే లేదు. నాదగ్గర వున్న రూపాయిలన్నీ మీ ఫీజులకి, మీ మందుల షాపులో మీరు వ్రాసిన దిక్కుమాలిన టానిక్కులకీ అయిపోయాయి'' సీరియస్‌గా చెప్పాడు పేషెంటు.

-పి. సరోజ (అమలాపురం)

## ఎవరతను?

''నిన్న నీకు యాక్సిడెంట్ అయినచోట ఎవరూ పట్టించుకోకపోతే పాపం ఎవరో ఒకాయన హాస్పిటల్‌కి తీసుకెళ్లి నీ ప్రాణం కాపాడాడంట కదా!... ఇంతకీ ఎవరతను?'' అడిగాడు తన ఫ్రెండు రమేష్‌ను.

''నన్ను గుద్దేసిన అంబులెన్సు డ్రైవర్!'' చెప్పాడు రమేష్ బెడ్‌మీద నీర్సంగా మూలుగుతూ.

## బెదరదండి

''నవ్వమంటే అలా సీరియస్‌గా, కోపంగా ముఖం పెట్టావేంటయ్యా?'' చిరగ్గా అన్నాడు ఫోటోగ్రాఫర్ ఫోటో తీయించుకోవడానికొచ్చిన పల్లెటూరి ఆసామిని చూస్తూ.


''నవ్వుతూ దిగిన ఫోటోను చూపిస్తే మా ఆవిడ బెదర్దండి మరి!...''

## డబ్బులిచ్చి చావదే...

''మీ ఆఫీసరుగారి భార్య సరుకుల్ని తెమ్మన్నప్పుడల్లా విసుక్కుంటావేంటి?... ఆవిడ చెప్పిన పనిచేసి మీ ఆఫీసరుగారి మెప్పు పొందొచ్చుగా?'' అడిగాడు ఆనంద్ తన ఫ్రెండ్ గోపాల్‌ని.

''పొందొచ్చు!... కాని సరుకులకి ఆవిడ డబ్బిచ్చి చావదే!...'' చెప్పాడు అసలు విషయం.

-తుమ్మిశెట్టి భుజంగరావు (పాలకొల్లు)




టైమ్ ముందుగానే తెలీదుకదా!'' అన్నాను.

''ఓహ.. అలాగా'' నాటకీయంగా అంటూ నవ్వాడు చక్రపాణి.

అంతలో.. ''బాబూ.. చక్రీ!'' అంటూ వచ్చిన తల్లిని ప్రశ్నార్థకంగా చూసాడతను.

''వీడియో తీయాలంటూ అవతల మన చుట్టాలంతా గోలపెడ్తున్నార్రా.. పిల్లలంతా సంబరంగా కూర్చొని సిద్ధంగా ఉన్నారు.. ఆ వీడియో అబ్బాయెక్కడ?'' అంది.

నేను చప్పున కదిలాను.

''ఆ వీడియోగ్రాఫర్‌ని నేనేనండీ! టైముంది కదాని.. మాట్లాడ్తూ నిల్చున్నాం..'' అంటూ కెమెరా పట్టుకున్న మా మల్లేష్‌వైపు నడిచాను.

బంధుమిత్ర పరివారంతో, రంగు రంగుల పట్టుచీరలు, నగలూ ధరించి ఖరీదైన అలంకరణలతో కళకళలాడుతూ ఎదురుచూస్తున్న ఆడపడుచులంతా ముందుకొచ్చి నిలబడ్డారు.

అందర్నీ వీడియోతీసి, వివాహ వేదికవైపు నడిచాను.

చక్రపాణి తన ఫ్రెండ్స్‌ని రిసీవ్ చేసుకుంటూ, వారితో కలిసి ఫోటోలు తీయించుకుంటూ అందరినీ పరిచయం చేస్తున్నాడు.

''కొత్త పెళ్ళికొడుకా..!'' అంటూ చక్రపాణిని వాళ్ళు ఆటలు పట్టిస్తూ, జోక్సూ, కామెంట్సూ చేస్తూ సరదాగా నవ్వుతున్నారు.

''ఇంతకీ.. పెళ్ళికూతురెక్కడరా..?'' అడిగాడు ఓ ఫ్రెండ్.

''ఇక్కడికి కొద్దిదూరంలోనే ఉంది వాళ్ళిల్లు. అక్కడ్నుంచి రావాలి. ఇంకా టైముంది కదా.. ఒక్కసారే పెళ్ళిపీటల మీద చూడొచ్చులే!'' అన్నాడు చక్రపాణి.

అతడి సంతోషం, ఉత్సాహం చూస్తూ నేను కూడా రాబోయే నా కళ్యాణ ఘడియల్ని ఊహించుకుంటూ, ఆ అనుభూతిని ఆస్వాదిస్తున్నాను.

నాకు ఆశ్చర్యం కలుగుతోంది. వీడియోగ్రాఫర్‌గా నేను ఎన్నో పెళ్ళిళ్ళని వీడియోతీసాను. ఎందరో పెళ్ళికొడుకుల్ని చూసాను. కానీ, ఎందుకో తెలీదు.. వారెవరిలోనూ కన్పించని పెళ్ళికళ, నాలో కలవరం.. చక్రపాణిని చూస్తోంటే కలుగుతున్నాయి.

ఏమిటీ విచిత్రం..?

• • •

'వందే ముకుంద ప్రియం బాబూ.. ఆ తమలపాకుతో కొద్దిగా నీళ్ళు తీసుకొని ఇక్కడ చల్లు..' పురోహితుడు పెళ్ళికొడుకుచేత మంత్రాలు చెప్పిస్తుంటే.. చక్రపాణి ఆయన చెప్పినవి వల్లిస్తూ, ఆయన చెప్పినట్లు చేస్తున్నాడు.

పెళ్ళికొచ్చిన వాళ్ళంతా జరుగుతున్న కార్యక్రమాన్ని శ్రద్ధగా చూస్తున్నారు.

నేను కెమెరాతో ప్రతిచర్యనీ షూట్ చేస్తూ తిరుగుతున్నాను.

కొందరు అల్లరి పిల్లలు వీడియోలో తాము కూడా కన్పించాలనే ఆశతో అస్తమానం కెమెరాకి అడ్డుగా వస్తున్నారు. పెద్దవాళ్ళలో కూడా కొందరు ప్రక్కవాళ్ళకి తెలీకుండా ఫోజులిస్తుంటే నాకెందుకో నవ్వొచ్చింది.

''అబ్బాయి అందంగా ఉన్నాడు.. ఇక అమ్మాయెలా ఉంటుందో?''

''అమ్మాయి కూడా మంచి ఎరుపేనట.. డిగ్రీ చదివిందట.. కడప దగ్గర ఏదో ఊరట.. ఇద్దరమ్మాయిల తర్వాత మూడో అమ్మాయిట...''

''కట్నం ఏమాత్రం ఇస్తున్నారో..''

''ఇద్దరూ చదువుకున్న వాళ్ళేకదా.. ఇచ్చి పుచ్చుకోవడాలు బాగానే జరిగుంటాయ్.''

పెళ్ళికొచ్చిన కొందరు మాట్లాడుకుంటున్న మాటలు నా చెవిన పడ్తున్నాయి. అయితే.. ప్రతి పెళ్ళిలోనూ ఇలాంటివి సహజమే కాబట్టి.. పెద్దగా పట్టించుకోలేదు నేను.

పెళ్ళిపందిరిలోని కార్యక్రమాన్ని షూట్ చేస్తూ చక్రపాణి వంకే చూస్తున్నాను.

''అబ్బాయ్.. కొంచెం తలెత్తరా! అమ్మాయిలా అలా తలొంచుకుంటే ఎలా?'' పెద్దగా అన్నారెవరో.

చక్రపాణి తల పైకెత్తి చిరునవ్వుతో చూసాడు.

'ఆ బుగ్గన చుక్క కొద్దిగా చెదిరింది. ఎవరూ పట్టించుకోరేం?' క్లోజప్‌లో చూసిన నేను ఆ విషయం ఎవరికి చెప్పాలో తెలీక విజయ్‌ని పిలిచి చెప్పాను.

విజయ్ వెళ్ళి చక్రపాణి తల్లికి చెప్పాడు.

ఆవిడ వెంటనే పెళ్ళి చీరచెంగుతో అతడి బుగ్గన చుక్కని చెదిరినచోట తుడిచి సరిచేసింది.

అది కూడా కెమెరాలో బంధించాను.

మేళ తాళాలు హోరుమంటున్నాయి.

పురోహితుడు ఆ వాయిద్యాల్ని ఆపుచేయించమని పురమాయించాడు.

పెళ్ళికొడుకుచేత మరికొన్ని మంత్రాలు చదివించాక, ప్రక్కకి తిరిగి కేకేసాడు–

''అయ్యా.. పెళ్ళికూతుర్ని తీసుకురండి.''

''పెళ్ళికూతుర్నట.. పెళ్ళికూతుర్ని తీసుకురండీ!'' ఇద్దరు ముగ్గురు కోరస్‌గా అరిచారు.

''ఆ! ఆ!! అలాగే.'' ఆడవాళ్ళు లోపలికి పరిగెత్తుకెళ్ళారు.

''టైం దాటకముందే త్వరగా తీసుకురావాలి..'' మరో పెద్దమనిషి గట్టిగా హెచ్చరించాడు.

నేను వెంటనే కెమెరా యాంగిల్ మార్చుకొని పెళ్ళికూతురు వచ్చే దిశవైపు తిరిగి నిల్చున్నాను.

ముప్పై సెకండ్లు గడిచాయి.

''పెళ్ళికూతురొస్తోంది..'' ఒకమ్మాయి పెద్దగా చెప్పింది.

'వ్యూఫైండర్'లోంచి చూస్తూ పెళ్ళికూతురి పాదాల రాకని కెమెరాలోకి ఎక్కిస్తూ ఫ్రేమ్‌ని మెలిమెల్లిగా క్రింద నుంచి పైకి సారించాను.

క్లోజప్‌లో ఆమె ముఖాన్ని స్టిల్ చేయాలనే ఆలోచనతో సిద్ధంగా వున్నాను.

ఆమె వంచుకున్న తలని నెమ్మదిగా పైకెత్తింది.

అంతే..!

ఒక్కసారిగా నిశ్చేష్టుడినయ్యాను.

• • •

''.. అవును. నాకు ప్రేమకంటే బ్రతకడం ముఖ్యం. కనీసం ఒకపూట కూడా కడుపు నింపలేని ప్రేమని కాపాడుకుంటూ, తీరని అవసరాల్ని తీర్చుకునేందుకు దారులు వెదుక్కుంటూ.. ఆ దారిలో ఎదురయ్యే కష్టాల్నీ, సమస్యల్నీ పరిష్కరించుకుంటూ జీవితాన్ని గడిపేయడం నాకిష్టంలేదు. ఏదో ఒక ఆధారం, నిలకడ, స్థాయి అంటూ లేని ఆ స్థితికి... 'మన దురదృష్టం, ఖర్మ' అని సరిపెట్టుకుంటూ.. 'మంచిరోజులు వస్తాయి.. వస్తాయి...' అని రేయింబవళ్ళు పడిగాపులు పడ్తూ క్షణమైనా శాంతి, సౌఖ్యాల్లేని అలాంటి జీవితాన్ని మోసేశక్తీ, సహనం నాకు లేవు.

నాకు హాయిగా గడిచిపోయే జీవితం కావాలి. పదిమందిలో నాకు గొప్ప పేరు ప్రఖ్యాతులు అక్కర్లేదు కానీ.. సుఖంగా బ్రతకడానికి అన్ని సౌకర్యాలు కల్పించే అర్హతలున్న భర్తతో ఆనందంగా జీవించే మామూలు సంతోషం కావాలి. నిజమే.. నేనిన్ను ప్రేమించాను. అయితే.. నీ దగ్గరున్నంతసేపే ఆ ప్రేమ నన్ను ప్రపంచాన్ని మరిపింపజేసింది. కానీ.. ఒంటరిగా ఉన్నప్పుడు ప్రాక్టికాలిటీ నా కళ్ళముందు కన్పించేది. హాయిగా బ్రతకాలనే ఆశ ముందు నీప్రేమ, నీపైన నాకున్న ప్రేమ చాలా చిన్నవిగా కనిపించాయి. మన ప్రేమ మాత్రమే కాదు.. ఎంత గొప్పగా ప్రేమించుకునే వారి ప్రేమలయినా సరే.. ప్రాక్టికాలిటీ ముందు నిలబడలేవు. అంతగా ఆర్థిక స్తోమత, ఆదాయంలేని, పైగా.. వేరే కులానికి చెందిన నిన్ను చేసుకోవాలంటే మా అమ్మా నాన్న ఒప్పుకోరు. వాళ్ళని ఎదిరించి, నన్ను కనిపెంచిన వారి మనసు కష్టపెట్టి నిన్ను పెళ్ళిచేసుకోవడం న్యాయమేనంటావా? మనం పెళ్ళి చేసుకున్నా ఆర్థికంగా ఎన్నో కష్టాల్ని ఎదుర్కోవాలి. ఎందుకు చెప్పు అదంతా? అందుకే నేనీ నిర్ణయం తీసుకున్నాను. చక్రపాణితో నా జీవితం హాయిగా గడిచిపోతుంది... మా అమ్మానాన్న కూడా సంతోషంగా ఉంటారు. చెప్పు వంశీ.. నేను చేసింది తప్పంటావా?''

కాలేజీలో పరిచయమై నా ప్రేమికగా మారి 'నీ ప్రేమే నా జీవితం, ప్రాణం!' అంటూ నేనే సర్వస్వమన్నట్లుగా మూడేళ్ళపాటు నాతో ప్రేమ వ్యవహారం సాగించిన ఆమెకి అంతగా ఆర్థికస్తోమత, ఆదాయం లేని నా పరిస్థితి, నా కులం.. అప్పుడెందుకు గుర్తుకు రాలేదు? సంవత్సరంలోగా.. ఆర్థికంగా స్థిరపడ్డాకే పెళ్ళిచేసుకుందామనీ, అప్పటివరకు ఉత్తరాలు సైతం వద్దని చెప్పుకొని విడిపోయాక.. ఇక్కడికొచ్చి వీడియోగ్రాఫర్‌గా స్థిరపడిన నాకు– ఇంకా సంవత్సరం తిరక్కుండానే మరోవ్యక్తిచేత తాళి కట్టించుకోవడానికి సిద్ధపడిన ఆమె 'ప్రే..మై..క.. హృదయా'నికీ, ఆమె వ్యక్తిత్వానికీ, ఆమె 'మానసిక ఎదుగుదల'కీ జోహార్లర్పించాలన్పించింది.

నా మౌనాన్ని తను ఎలా అర్థం చేసుకుందో మరి..

''నామాట విని నువ్వు కూడా మంచి ఆర్థికస్తోమత వున్న అమ్మాయిని చూసి పెళ్ళిచేసుకో. ప్రేమ త్యాగాన్నే కోరుతుంది. మన ప్రేమ సఫలం కాకున్నా నా మనసులో మాత్రం నేనిన్ను ప్రేమిస్తూనే వుంటాను. నన్ను నమ్ము. మన ప్రేమ విషయం మాత్రం దయచేసి ఎవరికీ తెలియనివ్వకు... ముఖ్యంగా నా భర్తకి!'' అంది.

అప్పటివరకూ తల వంచుకొని మనసులోని బాధని అదిమిపెట్టడానికి ప్రయత్నిస్తున్న నేను.. ఆ చివరి మాటకి చివుక్కున తలెత్తాను.

ఆమె కళ్ళలోకే సూటిగా చూస్తూ అన్నాను–

''దురదృష్టవశాత్తూ నాకు వ్యక్తిత్వం, సంస్కారం అనేవి ఇంకా మిగిలున్నాయి. నీకు ప్రేమకంటే బ్రతకడం ముఖ్యంకావచ్చు.., కానీ నాకు బ్రతకడం కంటే జీవించడం ముఖ్యం. నా అదృష్టం కొద్దీ నువ్వు చెప్పే ఈ చివరిమాటలు వినే అవకాశం దొరికింది. లేకుంటే నిన్నే తలుచుకుంటూ జీవితమంతా పిచ్చివాడిలా మిగిలిపోయేవాణ్ణి. నువ్విచ్చిన అమూల్యమైన సలహాకి థాంక్స్! అన్నట్టు... నన్ను నీ మనసులో ప్రేమిస్తూ నన్ను కూడా అపవిత్రం చేయకు. కనీసం నీ భర్తకైనా మనస్ఫూర్తిగా న్యాయం చెయ్యి.''


అంతలో...

''అప్పగింతల కార్యక్రమానికి అన్నీ సిద్ధమయ్యాయి... ఇదిగో అబ్బాయ్.. ఈ వీడియోగ్రాఫర్ ఎక్కడికెళ్ళాడూ..?'' అంటూ బయట ఎవరో అంటున్న మాటలు విన్పించే సరికి, కెమెరా భుజం మీదకి చేర్చుకుంటూ–

''ఓ.కె. విష్యూ హ్యాపీ మేరీడ్ లైఫ్!'' అని చెప్పి అక్కడ్నుంచి కదిలాను.

★

## పత్రికా పురాణం



మనదేశంలోని అన్ని రాష్ట్రాలలో కన్నా, ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువగా వార్తాపత్రికలు ప్రచురింపబడుతున్నాయి. అక్కడ 5,630 పత్రికలను పాఠకులు చదువుతున్నారు! ఢిల్లీలో 4,733, మహారాష్ట్రలో 3,775, పశ్చిమ బెంగాల్లో 2,992 పత్రికలూ వెలువడుతున్నాయి! 1985-94 సంవత్సరాల మధ్యకాలంలో 124.36 శాతం పత్రికల అమ్మకాలు పెరిగాయి. 1994 సంవత్సరంలో మనదేశంలో వున్న వార్తాపత్రికల సంఖ్య 35,601. వాటి సర్క్యులేషన్ 7,23,02000 కాపీలు!

## నావలో సాహసం

డేవిడ్ డిక్స్ వయసు 18 సంవత్సరాలు. అతను తన ఊరైన ఫ్రియామంటెల్ నుంచి తన 10 మీటర్ల పొడవైన ఓ నావలో బయల్దేరి కేప్‌హారన్‌ను చుట్టి వచ్చాడు- పడవలో తానొక్కడే. అతను చలికాలంలో దెబ్బతిన్న తన పడవలో ఈ ప్రయాణాన్ని సాగించి, ఒంటరిగా ప్రయాణం చేసిన మొదటి టీనేజర్‌గా రికార్డ్ సృష్టించాడు!

## షేర్‌షా రూపాయి!

తెల్లవారితే మనం రూపాయల గురించి ఆలోచిస్తూ వుంటాం. అవునా? అయితే, ఈ రూపాయిని ప్రవేశపెట్టింది ఎవరా అని, ఆ రూపాయిని ఖర్చుచేస్తున్న చాలాసార్లు అనుకుంటూ వుంటాం. ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించిన అతి సమర్థుడైన చక్రవర్తి షేర్‌షా రూపాయిని తొలిసారిగా మనదేశంలో ప్రవేశపెట్టాడు. ఆ రూపాయి ఘనత ఆయనగారిదే. అయితే ఈ రూపాయల కోసం మనం ఇన్నిన్ని పడరాని పాట్లు పడతాం అని షేర్‌షా ఊహించలేదో ఏమో!

-కొడిమెల

